


ఆదివారం 5-4-2026 పేజీలు : 8

మెదక్, ఏప్రిల్ 4 : పదహారేళ్ల తర్వాత మళ్లీ చేపట్టనున్న జనగణనకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుకు జనగణన కీలకం కావడంతో కేంద్రం కూడా ఇప్పటికే నియమ నిబంధనలు రూపొందించింది. ఈ మేరకు సంబంధిత అధికారులకు ఇప్పటికే శిక్షణ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణ అమలు చేయనున్నారు. మే 11 నుంచి క్షేత్రస్థాయి సమాచార సేకరణ చేయనున్నారు. దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో అత్యంత కీలకమైన జనగణన-2027ను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనుండటంతో జిల్లాస్థాయిలో విజయవంతంగా నిర్వహించడానికి అధికార యంత్రాంగం సర్వం సన్నద్ధమైంది. రాష్ట్రంలో జనగణనను 2027 ఫిబ్రవరి నుంచి నిర్వహించనున్న నేపథ్యంలో తొలిదశలో క్షేత్రస్థాయి సమాచార సేకరణను మే 11వ తేదీ నుంచి చేపట్టనుంది.



# జనగణన-2027కు సర్వం సిద్ధం

- మే 11 నుంచి క్షేత్రస్థాయి సమాచార సేకరణ
- చార్జ్ అధికారులు, క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ పూర్తి

## ఒక సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానం

### 20 లక్షలతో పంచాయతీ భవనం శంకుస్థాపన-టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

### ముఖ్య అతిథులకు ఘనంగా స్వాగతం పలికిన సర్పంచ్ సరిత, అశోక్

2 లో..

కొండాపూర్ ప్రజా జ్యోతి

మండల పరిధిలోని గంగారం గ్రామంలో గంగారం గ్రామంలో అభివృద్ధి పనులకు ఊపొచ్చింది. అభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయి. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన పనులు ఘనంగా కొనసాగుతు న్నాయి.గ్రామ అభివృద్ధిలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ.20 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి హాజరై, గ్రామ సర్పంచ్ సరిత అశోక్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.గ్రామంలో పండుగ వాతావరణంచైర్మన్ గ్రామంలోకి రాగానే ప్రజలు డప్పుల చప్పుళ్లతో, బాణసంచా కాల్చుతూ ఘన స్వాగతం పలికారు. గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి కార్యక్రమాలను పండుగలా నిర్వహించారు.



## ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) నియామకం



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:

సంగారెడ్డి, ఏప్రిల్ 4 ,2026 : ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపట్టుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్...

మిగతా 4లో...

# మహనీయుల జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**అల్లాదుర్గం ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం.. మహనీయుల జయంతి సందర్భంగా ఈనెల 13న జోగిపేట లోని శ్రీరామ ఫంక్షన్ హాల్ లో జరిగే ఉత్సవాలకు భారీ సంఖ్యలో తరలిరావాలని కార్యక్రమ నిర్వాహకులు ఆరిట్యాకల శంకరయ్య, పొట్టి పల్లి మొగులయ్య,లు కోరారు. జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను స్మరించుకునేందుకు, వారి ఆశలను కొనసాగించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని , ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బసన్న గారి బలరాం, సర్పంచుల ఫోరం మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బాల్రాజ్, మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశి పాగా ఇమ్మయ్య, ఎస్సీ జిల్లా నాయకులు ఎర్రం దేవదాస్, దళిత సంఘాల



నాయకులు శ్రీనివాస్, గార్లపల్లి మల్లేశం, సూర్య కుమార్, మోహన్ రాథోడ్, తుకారం, రామచందర్, నవీన్, సాయిబాబా తదితరులున్నారు.

# హెచ్ పివి (హ్యూం) వ్యాక్సిన్ ప్రారంభించిన సర్పంచ్ పర్వీన్ సుల్తానా చోటు మియా

### మహిళల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

**రేగోడ్ ప్రజా జ్యోతి ( ఏప్రిల్ 4):** రేగోడ్ మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆరోగ్య శాఖ మంత్రి మంత్రివర్యులు గౌరవ దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పర్వీన్ సుల్తానా చోటమియా చేతులమీదుగా శనివారం నాడు హెచ్ పివి (హ్యూం) వ్యాక్సిన్ కార్యక్రమాన్ని రిబ్బేన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ14 ఏళ్లు నిండిన బాలికలు హ్యూం వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా వారికి గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేతా, తాసిల్దార్ దత్తారెడ్డి, ఎంపీడీవో సీతారావమ్మ, మహిళా సమాఖ్య ఏపిఎం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఒక సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానం

### 20 లక్షలతో పంచాయతీ భవనం శంకుస్థాపన-టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

### ముఖ్య అతిథులకు ఘనంగా స్వాగతం పలికిన సర్పంచ్ సరిత, అశోక్





**కొండాపూర్ ప్రజా జ్యోతి.** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గంగారం గ్రామంలో అభివృద్ధి పనులకు ఊపొచ్చింది. అభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయి. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన పనులు ఘనంగా కొనసాగుతున్నాయి.గ్రామ అభివృద్ధిలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ.20 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి హాజరై, గ్రామ సర్పంచ్ సరిత అశోక్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.గ్రామంలో పండుగ వాతావరణంచైర్మన్ గ్రామంలోకి రాగానే ప్రజలు డప్పుల చప్పుళ్లతో, బాణసంచా కాల్చుతూ ఘన స్వాగతం పలికారు. గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి కార్యక్రమాలను పండుగలా నిర్వహించారు. గ్రామ పెద్దలు, నాయకులు శాలువాలతో సత్కరించి అభివృద్ధిపై తమ ఆశలను వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన ప్రారంభోత్సవాలు చేశారు.గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన నిర్మల జగ్గారెడ్డి, పూర్తయిన ఇళ్లకు ప్రారంభోత్సవం నిర్వహించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి అర్హుడికి ఇల్లు కల్పించడం, అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడం మా బాధ్యత” అని తెలిపారు.గ్రామ భద్రతకు సీసీ కెమెరాలుగ్రామ భద్రతను దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. నేరాల నియంత్రణ, ప్రజల రక్షణ కోసం పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు.సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికిప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి మంజుల, ఏఈపీఆర్ శ్రీనివాస్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ అలవేణి నరసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, మాజీ ఎంపీపీ యాదయ్య, మనసంపల్లి గ్రామ సర్పంచ్ రామ్ చందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# నివాస పూరి గుడిసె దగ్ధం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్4:**నివాస పూరిగుడిసె దగ్ధమై అందులో నిత్యవసర సరుకులు పూర్తిగా కాలిపోయి ఓ పేద కుటుంబం నిరాశ్రయుల య్యారు . కౌడిపల్లి గ్రామానికి చెందిన రెడ్డి నరసింహులు నివాస పూరిగుడిచే శుక్రవారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అగ్నికి ఆహుతి అయింది సమయానికి నరసింహులు కుటుంబం ఊరు వెళ్లడంతో పెద్ద ప్రమాదం తప్పింది నివాస పూరి గుడిసెలోని నిత్యవసర సరుకులు పూర్తిగా కాలిపోవడంతో నరసింహులు కుటుంబం నిరాశ్రియులైనారు.విషయం తెలుసుకున్న ఆర్ ఐ శనివారం విజయలక్ష్మి సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుడు రెడ్డి నరసింహులు ప్రభుత్వ ఆదుకోవాలని వేడుకున్నారు తాత్కాలికంగా సర్పంచ్ కృష్ణ గౌడ్ ఒక నెల సరిపడా నిత్యవసర సరుకులు తదితర సామాగ్రిని తన పాలకవర్గం ద్వారా అందించారు. కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు జిపి వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

# దుకాణాల షెటరు పగలగొట్టి నగదు అపహరణ




**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్4:** తాళం వేసి ఉన్న దుకాణం షట్టర్లు పగలగొట్టి నగదు దోచుకెళ్లిన ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కౌడిపల్లి మండల కేంద్రంలోని జాతీయ ప్రధాన రహదారి ప్రక్కన గల ఉదయ్ రాముకు చెందిన హరి ఓం ఎంటర్ప్రైజెస్ పెయింటింగ్ దుకాణం కు రాత్రి తాళాలు వేసి వెళ్లాడు ఉదయం షాప్ కు వెళ్లేసరికి షటర్లు పగలగొట్టి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు అయితే దుకాణంలో నగదు లేకపోవడంతో అక్కడి నుండి వెళ్లిపోయారు అక్కడినుండి మండల పరిధి వెంకట్రావుపేట్ గేటు వద్ద మల్లేశం కు చెందిన తిరుమల ట్రేడర్స్ దుకాణంలో షెటర్లు పగుల కొట్టి దుకాణంలోని గల్లాలో 9 వేల నగదును దోచుకెళ్ళారు పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి ఆధారాలు సేకరించారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అమర్ తెలిపారు.



# భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం పెంచాలి

## సర్పంచ్ పెంజర్ల మమత నర్సింహ యాదవ్

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 04:**
ఆర్ఆర్ఆర్ (రీజినల్ రింగ్ రోడ్) నిర్మాణం నేపథ్యంలో శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన 22 మంది రైతులు తమ భూములు కోల్పోతున్నరు అని వారికి తగిన పరిహారం కల్పించాలని డిమాండ్‌తో శనివారం



మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించామని గ్రామ సర్పంచ్ పెంజర్ల మమత నర్సింహ యాదవ్ అన్నారు, వారు మాట్లాడుతూ ,,రింగ్ రోడ్ బాధితులకు మరింత ఎక్కువ పరిహారం చెల్లించాలని కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు ఉప్పునూతల దత్తాత్రేయ,ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్,నక్కలపల్లి నారాయణ యాదవ్,బజారి దుర్గారెడ్డి,కుమ్మరి చంద్రం,కుమ్మరి ఎల్లం, ఉప్పునూతల శంకర్ గౌడ్,గడ్డె చాలా ఆంజనేయులు,ఎరుకలి పోచమ్మ తో పాటు రింగ్ రోడ్ బాధిత రైతులు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను వివరించారు.

# విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు




**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 04:**
విధులకు ఆటంకం కలిగిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు,ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన శ్యామ్ అనే వ్యక్తి శివ్వంపేట పంచాయితీ సెక్రటరీ రమాదేవి కి తన విధులు నిర్వహిస్తుంటే ఆటంకం కలిగిస్తున్నారని,సోషల్ మీడియాలో మెసేజ్ పెడుతూ ఇబ్బంది పెడుతున్నారని ఫిర్యాదు చేసిందని,పై ఫిర్యాదును కేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.

# యువకుడు అదృశ్యం--కేసు నమోదు

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 04;**
శివ్వంపేట మండలం శభాష్ పల్లి గ్రామ శివారులో గల భాగ్యనగర్ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న కుల్దీప్ (24)అనే కూలి కనిపించట్లేదు అని అతని సోదరుడు దిలీప్ కుమార్ ఫిర్యాదు చేసినట్టు ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఝార్ఖండ్ రాష్ట్రానికి చెందిన అన్నదమ్ములు ఇద్దరు కూలి పనిపై శివ్వంపేట మండలం శభాష్ పల్లి గ్రామంలో గల భాగ్యనగర్ కాపర్ ప్రైవేట్ కంపెనీలో కూలిగా పనిచేస్తూ కంపెనీకి సమీపంలో గల రేకుల షెడ్డులో మిగతా



కూలీలతో పాటు నివాస ఉంటున్నట్లు తెలిపారు,31-03-2026 నాడు అన్న యధావిధిగా పనికి వెళ్లాడు అని తమ్ముడు అదే షెడ్లో ఉన్నాడు అని, పని ముగించుకొని అన్న ఇంటికి వచ్చింది చూసేసరికి కుల్దీప్ కనిపించలేదని,చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభించలేదు అని శనివారం పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేశారని తెలిపారు,పై ఫిర్యాదును కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని,కంపెనీలో పని చేస్తే కూలీలకు ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులు తెలిపాలని ఎస్ఐ మధుకర్ రెడ్డి అన్నారు,

# అగ్ని ప్రమాద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ

## -అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కృష్ణ టీం

**కొడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 4:**
కొడిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో పూరి గుడిసె పూర్తిగా దగ్ధమై నిరాశ్రయులైన రెడ్డి నర్సింలు కుటుంబానికి స్థానిక సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జిల్లా సర్పంచలపురం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కృష్ణ టీం సభ్యులు అండగా నిలిచారు. బాధిత కుటుంబానికి తక్షణ ఉపశమనంగా బియ్యం, నిత్యావసర సరుకులు నగదు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ టీం సభ్యులు మాట్లాడుతూ, అగ్నిప్రమాదం వల్ల ఇల్లు, సామాన్లు కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రతి ఒక్కరూ సహాయం చేయాలని పిలుపునిచ్చారు. బాధిత కుటుంబానికి భరోసా కల్పిస్తూ, అవసరమైతే మరింత సహాయం అందించేందుకు



ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున గౌడ్, వార్డు సభ్యులు లక్ష్మీ, శరత్ కుమార్, దేవేందర్, రమేష్ నాయక్, ప్రశాంత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొడ శ్రీనివాస్ గుప్తా రాగుల భూమయ్య , ,పాష, నాగరాజు, తిరుమలేష్, అశోక్, కుర్వ లక్ష్మణ్, తదితరులు హాజరై బాధిత కుటుంబానికి తమ వంతు సహాయాన్ని అందించారు.

# గజ్వేల్‌లో కాంగ్రెస్ దాడి కలకల

## క్యాంపు ఆఫీస్‌పై దాడి.. సహించం: తూప్రాన్ మున్సిపల్ చైర్‌పర్సన్ బొంది రజిని రవీందర్ గౌడ్

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 04:**
సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని మాజీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని తూప్రాన్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి బొంది రజిని రవీందర్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను అమానుషం, ప్రజాస్వామ్యానికి మచ్చగా పేర్కొన్నారు. ఇందులో భాగంగా చైర్పర్సన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రతిపక్ష నేత కార్యాలయంపైనే దాడి జరగడం ఇప్పటి వరకు



ఎప్పుడూ చూడలేదని, ఇది ప్రభుత్వం వైఫల్యానికి స్పష్టమైన ఉదాహరణ అని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ చెప్పుకునే నాయకత్వం, వాస్తవానికి గూండా రాజ్యాన్ని నడుపుతోందని ఘాటు విమర్శలు చేశారు. కార్యాలయంలో ఫర్నిచర్ ధ్వంసం చేయడం, అల్లర్లు సృష్టించడం వెనుక ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హెచ్చరించారు. ఇలాంటి దాడులు కొనసాగితే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తప్పవని, ఆ పరిణామాలకు ప్రభుత్వం మరియు పోలీసులు పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.

# బేతాళ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా ఘనంగా పోచమ్మ దేవతకు బోనాలు



**అల్లాదుర్గం ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):**
అల్లాదుర్గం.. జిల్లాలోని రెండో అతిపెద్ద జాతర అయిన అల్లాదుర్గం బేతాళ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం పోచమ్మ దేవతకు భక్తులు ఘనంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు బోనాలతో గ్రామ పురవీధుల గుండా పోచమ్మ తల్లిని స్మరిస్తూ భక్తిశ్రద్ధలతో, డప్పు వాయిద్యాలు, భజనలను, శివసత్తులతో పోచమ్మ ఆలయానికి చేరుకొని ఐదు ప్రదక్షిణలు చేసి భక్తులు అమ్మవారికి బోనాల మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాలను తిలకించడానికి గ్రామస్తులే కాకుండా చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలు భారీగా తరలివచ్చారు.



# బిఆర్ఎస్ నాయకులు అరెస్ట్




**అల్లాదుర్గం ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):**
అల్లాదుర్గం.. బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని జ×ణ విచారణ సందర్భంగా పార్టీ పిలుపుమేరకు హైదరాబాద్ కు వెళ్తున్న బిఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరంకుశ పాలన చేస్తూ, అరెస్టులతో న్యాయాన్ని అనిచివేస్తే సహించేది లేదన్నారు. తెలంగాణ ప్రజలు ఈ ప్రభుత్వ వైఖరిని గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు మాజీ ఎంపీటీసీ దశరథ్, మాజీ సర్పంచ్ బే, మాజీ ఉపసర్పంచ్ నర్సప్ప ముఖ్యనాయకులు మోహన్ రాథోడ్ , శివరాం నాయక్, తదితరులు ఉన్నారు.

# ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) నియామకం




**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:**

సంగారెడ్డి, ఏప్రిల్ 4 ,2026 : ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపట్టుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో ఎస్ఐఆర్ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) నియామకం చేపట్టాలని, ప్రధాన రాజకీయ పార్టీలు తమ ప్రతినిధులను నియమించి ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. పెండింగ్ దరఖాస్తులు ,డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీ (డీఎస్ఈ) అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. బీఎల్ఓ లకు ఐడీ కార్డులు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ... ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినట్లు, ఫారం-6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి తెలిపారు. అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ బూత్‌లకు తప్పనిసరిగా బూత్ లెవల్ ఏజెంట్లను ఏర్పాటు చేయాలని ప్రధాన రాజకీయ పార్టీలకు సూచించాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు. బీఎల్ఓలు, బీఎల్ఏలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు నిర్వహించాలని తెలిపారు. మ్యాపింగ్ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించి ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రతి అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ వద్ద ఐటీ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, ఈఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, సంగారెడ్డి తహసీల్దార్ జయరాం, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మనిర్భర్ మహిళాయోజన
## జహీరాబాద్ నిర్వహకులు విశ్వ మాంగళ్య మహాసభ
### సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ హస్బి పూర్ణిమ



**జహీరాబాద్, ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి న్యూస్):**
జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ తలపెట్టిన విశ్వ మాంగళ్య మహాసభ తల్లికి వందనం మాతృమూర్తుల సంస్కార సంఘం షాద్నగర్ లో కాన శాంతి వనం ఏసియన్ లార్జెస్ట్ మెడిటేషన్ సెంటర్ లో గల 48 గంటలు మహిళామూర్తుల ఆధ్వర్యంలో దేశ విదేశాల నుండి అనేకమైన తిథులు మహిళ లను ఉద్దేశించి ప్రసంగం చేయనున్నారు ఈ సభ ముఖ్య ఉద్దేశంచి బా అంటే తనదైన భాషలు, భాష భూషణ్ భజన్ భోజన్ నమన్ భవన్ శ్రమన్ అని సారాంశంపై మహిళ లందరికీ హిత బోధ చెయ్యనున్నారు. ఈ సభ ఉద్దేశించి హస్బి పూర్ణిమగారు మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆడబిడ్డ పడుతున్న అవస్థలను చూసి ఇలాంటి సభల ద్వారా అయినా కొద్దిగా అయినా మార్పు రావాలని అనే ఉద్దేశంతో ఈ సభకి హస్బి పూర్ణిమ మంచి ఉద్దేశంతో తన మన ధనం అన్ని విధాలుగా తన సొంతగా 300 మహిళలను జహీరాబాద్ నుండి తీసుకో పోవడం జరిగింది భాగ్యనగర్ నిర్వహకులు జహీరాబాద్ నుండి వచ్చిన మహిళలను చూసి చాలా ఆనందిస్తాహాలతో ప్రతి ఒక్క మహిళలకు అభినందనలు తెలిసి అలింగణం చేసుకోవడంతో జహీరాబాద్ మహిళలు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. జహీరాబాద్ మహిళలకు ఎప్పుడు అండగా ఉంటానని ప్రతి మహిళ తన సొంత కాలిపై నిలబడే వరకు శ్రమిస్తానని ప్రతి మహిళా తన సంతోషంగా ఉండే వరకు అండగా ఉంటానని హస్బి పూర్ణిమ తనదైన సొంత ఆలోచనతో జయరాబాద్ మహిళకి సభకి వచ్చిన మహిళలందరికీ సంతోషం వ్యక్తం చేస్తూ సభ ప్రసంగం చేయడం జరిగింది.

# ప్రేమ-శాంతి సందేశాలతో మార్మోగిన "రన్ ఫర్ జీసస్" ఘన విజయం




**రాయికోడ్ ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):**
ఈస్టర్ పండుగను పురస్కరించుకొని రాయికోడ్ మండలంలో నిర్వహించిన "రన్ ఫర్ జీసస్" కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది. ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం అనే మహత్తర సందేశాలతో చేపట్టిన ఈ ర్యాలీ మండలమంతా ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. శనివారం ఉదయం రాయికోడ్ చౌరస్తా వద్ద ప్రారంభమైన ఈ భారీ ర్యాలీలో క్రైస్తవ సంఘాల సభ్యులు, పాస్టర్లు, యువతతో పాటు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండల కేంద్రం నుంచి ప్రధాన రహదారుల గుండా సాగిన ఈ ర్యాలీ ప్రజల దృష్టిని ఆకర్షించింది. "యేసు ప్రేమ -- ప్రపంచానికి శాంతి" అనే



నినాదాలతో యువత ఉత్సాహంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాల్గొన్న వారంతా క్రమశిక్షణతో ముందుకు సాగుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సమాజంలో ప్రేమ, శాంతి, ఐక్యత పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో సానుకూల మార్పులకు దారితీస్తాయని అభిప్రాయపడ్డారు. మొత్తంగా "రన్ ఫర్ జీసస్" కార్యక్రమం రాయికోడ్ మండలంలో భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

# దోమల నివారణకు మందు పిచికారి
## గుంతపల్లి సర్పంచ్ అనంత్ రెడ్డి

**కొండాపూర్ ప్రజా జ్యోతి:**



మండల పరిధిలోని గుంతపల్లి సర్పంచ్ పి. అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో వీధుల వారీగా దోమల మందు పిచికారి చేయించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ముమ్మర పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని, పరిసరాలను మాతో పాటు, గ్రామ ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుద్ధ్యం వైపు అడుగులు వేస్తున్నామని, రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలి అంటే ప్రజల యొక్క భాగస్వామ్యం ముఖ్యమని, ప్రజలందరూ సహకరించి పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. రానున్న వర్షాకాలం రీత్యా పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉంది కాబట్టి, పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా దోమల బారి నుండి మనం రక్షించుకోవాలంటే మన ఇంటి చుట్టూ పరిసరాలను, పరిశుభ్రంగా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్య పై మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులతో జగ్గారెడ్డి, నిర్మల సమీక్ష సమావేశం

**-ఎండా కాలంలో సంగారెడ్డి నియోజకవర్గం లో ఎక్కడా తాగు నీటి సమస్య రావద్దు...**

**అధికారులకు జగ్గారెడ్డి నిర్మల ఆదేశం**



.... వేసవి కాలం నేపథ్యం లో సంగారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని జగ్గారెడ్డి, నిర్మల అధికారులను ఆదేశించారు. శనివారం సంగారెడ్డి పట్టణం రామ్ నగర్ లోని జగ్గారెడ్డి ఇంట్లో మిషన్ భగీరథ, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులతో జగ్గారెడ్డి, నిర్మల సమీక్ష సమావేశం నిర్వహించారు. సంగారెడ్డి నియోజకవర్గం లోని నాలుగు మండలాల, రెండు మున్సిపాలిటీ లలోని స్థానిక నేతలు, ప్రజా ప్రతినిధులు ఈ సమావేశం లో పాల్గొన్నారు. **కంది, సంగారెడ్డి మండలాలు:**కంది, సంగారెడ్డి మండలాల్లో మిషన్ భగీరథ లో అత్యవసర పనుల కోసం 18 లక్షలు కావాలని అధికారులు జగ్గారెడ్డి కి వివరించారు. కంది, సంగారెడ్డి మండలాల్లో మిషన్ భగీరథ పైప్ లైన్ రిపేర్లు, ఓవర్ హెడ్ ట్యాంక్ ల వంటి పనుల కోసం రూ.2.9 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశామని, నిధులు మంజూరు చేయించాలని అధికారులు జగ్గారెడ్డి ని కోరారు. **కొండాపూర్ మండలం:**కొండాపూర్ మండలం లో మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం అత్యవసరంగా 10 లక్షలు అవసరమని అధికారులు జగ్గారెడ్డి కి వివరించారు. మిషన్ భగీరథ శాశ్వత పనుల కోసం 80 లక్షల తో ప్రతీపాధనలు సిద్దం చేశారు. కొండాపూర్ మండలం లో మన్సాన్ పల్లి గ్రామానికి నీటి సరఫరా కోసం ప్రత్యేకంగా మునిదేవుని పల్లి లో సంప్ నిర్మాణం చేసి నీటి సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు జగ్గారెడ్డి కి వివరించారు. **సదాశివపేట మండలం:**మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా కోసం అత్యవసరంగా 15 లక్షలు కావాలని అధికారుల వినతి... నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో బోర్లు, మోటార్ ల కోసం 62 లక్షల తో ప్రతిపాదనలు సిద్దం చేసిన అధికారులు**సదాశివపేట మున్సిపాలిటీ:..** సదాశివపేట మున్సిపాలిటీ లోని 26 వార్డుల్లో మిషన్ భగీరథ ద్వారా రోజు విడిచి రోజు నీటి సరఫర జరుగుతుందని , దీనివల్ల ఇబ్బందులు వస్తున్నాయని స్థానిక నాయకులు జగ్గారెడ్డి కి తెలిపారు. సదాశివపేట లో 221 బోర్లు ఉండగా 30 బోర్లు పూర్తి గా డ్రై అయ్యాయని అధికారులు వివరించారు. తక్షణమే అవసరమైన చోట్ల అవసరం ఉన్న సంఖ్య లో వెంటనే బోర్లు వేయించాలని జగ్గారెడ్డి అధికారులకు సూచించారు. బోర్ల వేయడానికి టెండర్లు పూర్తయ్యాయి, త్వరలో వేస్తామని మున్సిపల్ కమిషనర్ వివరించారు. సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రి లో వెంటనే బోర్ వేసి మోటార్ బిగించాలని జగ్గారెడ్డి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపాలిటీ లో నీటి సరఫరా కోసం అత్యవసరంగా 30 లక్షలు కావాలని కమిషనర్ కోర గ, కలెక్టర్ ద్వారా నిధులు మంజూరు చేయిస్తానని జగ్గారెడ్డి తెలిపారు.**సంగారెడ్డి మున్సిపాలిటీ:**సంగారెడ్డి మున్సిపాలిటీ కి మిషన్ భగీరథ నుండి ప్రతీ రోజూ 2 మీణ నీరు తక్కువగా వస్తుందని దీంతో అన్ని వార్డుల్లో పూర్తి స్థాయి లో నీటి సరఫరా చేయలేక పోతున్నామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కూన సంతోష్ లు జగ్గారెడ్డి కి వివరించారు. మిషన్ భగీరథ నుండి బల్క్ వాటర్ సప్లై పెంచాలని కోరారు. మిషన్ భగీరథ నుండి వచ్చే నీటి పరిణామం కొలిచేందుకు ఫ్లో మీటర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారుల ను జగ్గారెడ్డి ఆదేశించారు. తాగు నీరు అనేది అత్యవసరం అని ఈ విషయం లో అధికారులు సత్వర నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీ లో తాను తెచ్చిన మంజీరా వాటర్ స్కీమ్ ను గత పదేళ్ల కాలంలో నాశనం చేశారని అందుకే ఈ సమస్యలు వస్తున్నాయని జగ్గారెడ్డి తెలిపారు.ఈ సమీక్ష సమావేశం లో నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్ ,సత్యనారాయణ, చిరు, నర్సింహ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి , సదాశివ పేట, సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ లు, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు

# ఉరుములు మెరుపుల మధ్య కొన్నిచోట్ల వర్షం

**వరి కోత. జొన్న పంటల రైతుల గుండెల్లో ఆందోళన**



కల్హే ర్.4.ఏప్రిల్. ప్రజా జ్యోతిః

కల్హేర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఉదయం నుంచి ఎండ తీవ్రతతో ఇబ్బంది పడుతోన్నా ప్రజలకు సాయంత్రం వేళ ఉపశమనం లభించింది. ఒకవైపు ఎండల నుంచి ఉపశమనం లభించినప్పటికీ, చేతికి వచ్చే దశలో ఉన్న పంటలపై ఈ అకాల జల్లులు ఎలాంటి ప్రభావం చూపుతాయోనని రైతులు కొంత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. వర్షంతో తడవకుండా ఉండడానికి టాపిక్లను ఉపయోగించడం మరియు దానిని తడవకుండా కాపాడడానికి రకరకాల ప్రయత్నాలు వేసుకోవడంలో నిమజ్జనం ఉన్నారు రైతులు ఎవరండీ.

# కల్తీ మామిడి పండ్లతో జాగ్రత్త పాటించాలి





**నా రా య ం ణ ఖే డ్ , ప్రజాజ్యోతి ఏప్రిల్ 4:** వేసవి కాలం ప్రారంభమైన వెంటనే మార్కెట్లో మామిడి పండ్ల రాక పెరుగుతుంది. అయితే వినియోగదారుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొంతమంది వ్యాపారులు సహజంగా కాకుండా రసాయనాలతో పండించిన కల్తీ మామిడిపండ్లను విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇవి ఆరోగ్యానికి హానికరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.సాధారణంగా మామిడిపండ్లను త్వరగా పండించేందుకు కార్బైడ్ వంటి రసాయనాలు ఉపయోగిస్తారు. ఇవి పండ్లలో విషపూరిత పదార్థాలను కలిగించి తలనొప్పి, వాంతులు, చర్మ సమస్యలు, దీర్ఘకాలికంగా కేన్సర్ వంటి వ్యాధులకు దారి తీసే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. నమ్మకమైన దుకాణాల నుంచే పండ్లు కొనుగోలు చేయాలి, తినే ముందు పండ్లను శుభ్రంగా కడగాలి చాలా ఆకర్షణీయంగా కనిపించే పండ్లపై అనుమానం ఉంటే కొనకుండా ఉండటం మంచిది. ప్రభుత్వం, ఆహార భద్రత అధికారులు కల్తీ పండ్ల విక్రయంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే సహజమైన పండ్లనే వినియోగించడం ఉత్తమం. **గుర్తించే విధానం:** సహజంగా పండిన మామిడి పండ్లు వాసనగా ఉంటాయి, రుచి తీయగా ఉంటుంది. కల్తీ పండ్లు బయటకు బాగా పసుపు రంగులో కనిపించినా లోపల ముదురు లేదా తెల్లగా ఉంటాయి. ఒకే రంగులో మెరుస్తూ కనిపిస్తే జాగ్రత పాటించాలి.

# కేసీఆర్ కార్యాలయం పై దాడి యావత్ తెలంగాణ మీద జరిగినట్లే

**గజ్వేల్ క్యాంపు కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**ఇదేనా మీ ప్రజా పాలన**

**జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు**

**జహీరాబాద్, ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి న్యూస్)ః** గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీద జరిగిన దాడి యావత్ తెలంగాణ మీద దాడి చేసినట్లు భావిస్తున్నాం. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి.. సీఎం రేవంత్ రెడ్డి గుండాయిజం పరి పాలనను ప్రోత్సహిస్తున్నారు. ఇది పూర్తిగా అప్రజాస్వామికం.. ఇదేనా మీరు ప్రజలకు అందిస్తున్న పాలన అని మేము ప్రశ్నిస్తున్నా మన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో శాంతిభద్రతలు కూడా లోప



భూయిష్టంగా మారాయి.గజ్వేల్ కార్యాలయం పై జరిగిన దాడి ఇందుకు నిదర్శనం. ఇలాంటి అరాచక పరిపాలనను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తీరును రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక వాటిని డైవర్షన్ చేసేందుకు హింస రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు. క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.. మళ్లీ ఇలాంటి దాడులు జరిగితే సహించబోమని హెచ్చరిస్తున్నా మన్నారు.

# తియ్యటి కొబ్బరి నీళ్లు కావాలా అవి నాణ్యమైన లేక ఏవైనా రసాయనులు కలిసినాయా

**తెలుసుకోవాలంటే కొన్ని చిట్కాలు పాటించాలి**

**నేటి రోజులలో ప్రతిదీ కల్తీ అవుతుంద కావున కొన్ని ముందు జాగ్రత్త**





**కల్వ్ ర్. 4.ఏప్రిల్. ప్రజా జ్యోతి :**

వేసవి వచ్చిందంటే ప్రతి ఒక్కరు చల్లదనం కొరకు చల్లటి పానీయాల కొరకు తగిలిన ఎన్ని వేడిన తట్టుకోవడానికి రోడ్డుకి ఇరువైపులా అందమైన అద్దాలలో ఈ రసాయనాలు కలుపుతున్నారో ఏమో తెలియదు కొబ్బరి తిట్రా ప్యాకెట్ లో ప్యాక్ చేసి రకరకాల రంగులతో అందమైన లేబుల్ లతో మార్కెట్లో దర్శనమిస్తున్నాయి ఏది కొనాలి ఏది తినాలి ఏది తాగాలి ఏది నాణ్యమైనది ఏది మంచిది తెలుసుకోవాలంటే నేటి రోజులలో ప్రతి వస్తువు కల్తీ కావున మన ఆరోగ్యాన్ని మనమే జాగ్రత్తగా ఉండాలంటే ప్రతి దాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వాటి యొక్క నాణ్యత దానిపై ముద్రించిన లోగో వాటిని గమనించి కొనుగోలు చేయడం నేటి రోజులలో ప్రకృతిలో లభించే ప్రకృతి అందించే సముద్రపు నీటి బొడ్డున అందమైన గార్లు వీచుకుంటూ చల్లని నీళ్లు అందించడానికి మేమున్నామంటూ కొబ్బరి చెట్లు స్వాగతం పలుకుతుంటాయి కానీ వాటిలో కూడా కల్తీలు జరుగుతున్న సంఘటనలు చాలా కనిపిస్తాయి ఈ వేసవిలో జాగ్రత్తలు పాటించి కొబ్బరి నీళ్లను సేవించడం మంచిదని నిపుణులు సూచనలు చేయుచున్నారు. కొబ్బరికాయను కొనేముందు ఈ 3 చోట్ల నొక్కి చూడండి!లా మందికి ఒక సందేహం ఉంటుంది.. కొబ్బరి బొండం కొన్న తర్వాత అందులో నీళ్లు తక్కువగా ఉండటం లేదా తీపి లేకపోవడం వంటివి జరుగుతుంటాయి. మరి తీపి నీళ్లు పుష్కలంగా ఉన్న కొబ్బరి బొండాన్ని ఎలా గుకొబ్బరి నీళ్లు ఇతర పానీయాల కంటే ఎందుకు మేలు? వంటి ఆసక్తికర విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం. **కొబ్బరి నీరు -- ప్రకృతి ఇచ్చిన ఎనర్జీ డ్రింక్:** శరీరాన్ని ఎప్పుడూ తేమగా ఉంచుకోవడానికి నీరు ఎంత ముఖ్యమో, ఎలక్ట్రోలైట్స్ ఉన్న కొబ్బరి నీళ్లు అంతకంటే ముఖ్యం. శీతల పానీయాలలో చక్కెర, రసాయనాలు ఎక్కువగా ఉంటాయి. కానీ కొబ్బరి నీళ్లలో సహజసిద్ధమైన పొటాషియం, మెగ్నీషియం ఉండటం వల్ల ఇది గుండెకు, చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. వేసవిలో వచ్చే అలసటను ఇది చిటికెలో మాయం చేస్తుంది. **తీపి నీళ్లు ఉన్న బొండాన్ని ఎంచుకోవడం ఎలా :** కొబ్బరి బొండం కొనేటప్పుడు ఈ చిన్న ట్రిక్స్ పాటిస్తే మీరు ఎప్పుడూ తీపి నీళ్లనే



ఆస్వాదించవచ్చు: రంగును గమనించండి: ముదురు ఆకుపచ్చ లేదా లేత పసుపు రంగులో ఉండే కొబ్బరి బొండాలను ఎంచుకోవడం ఉత్తమం. ఇవి తాజాగా ఉండి, నీరు తియ్యగా ఉండేలా చేస్తాయి. ఆకారం ముఖ్యం: సాధారణంగా మనం గుండ్రంగా ఉన్న కొబ్బరి బొండాలను తీసుకుంటాం. కానీ, శంకు ఆకారంలో ఉండే బొండాలలో గింజ (కొబ్బరి) తక్కువగా ఉండి, నీరు ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. ఆ మూడు కళ్ల రహస్యం: కొబ్బరి బొండం పైన ఉండే మూడు కళ్ల వంటి భాగాలను మెల్లగా నొక్కి చూడండి. అవి కొంచెం తడిగా లేదా మెత్తగా అనిపిస్తే, అందులోని నీరు తీయగా ఉన్నాయని అర్థం చేసుకోవచ్చు. వేసవిలో అనారోగ్యకరమైన పానీయాలకు దూరంగా ఉండి, ప్రకృతి సిద్ధమైన కొబ్బరి నీళ్లను ఆశ్రయించండి. ఇది మీ దాహాన్ని తీర్చడమే కాకుండా శరీరానికి కావాల్సిన పోషకాలను కూడా అందిస్తుంది. వచ్చేసారి కొబ్బరి బొండం కొనేటప్పుడు ఈ చిట్కాలను గుర్తుంచుకోండి! మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలంటే తలుజ పలు జాగ్రత్తలు వహించి కొబ్బరి నీళ్లపై శ్రద్ధ నాణ్యత గమనించి ఎక్కడైనా ఏదైనా లోపాలు కనిపిస్తే వెంటనే అటువంటి కొబ్బరినీళ్లు తాగకపోవడమే మంచిదని గమనించగలరు.



# చెన్నారావుపేటలో ఉచిత చెస్ట్ ఎక్స్-రే శిబిరం

**చెన్నారావుపేట ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రమైన చెన్నారావుపేటలో శనివారం ఉచిత చెస్ట్ ఎక్స్-రే శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి ప్రారంభించారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...ఆరోగ్యమే మనిషికి అసలైన సంపద అని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్య పట్ల అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా శ్వాసకోశ సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఇలాంటి ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజల ముంగిటకే తీసుకురావడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ సరోజ మాట్లాడుతూ.. ఈ చెస్ట్ ఎక్స్-రే కార్యక్రమం కేవలం చెన్నారావుపేటకే పరిమితం కాదని సోమవారం నుండి మండలంలోని గురిజాల సూరిపెల్లి పాపయ్యపేట అమీనాబాద్ గ్రామాల్లో కూడా ఈ శిబిరాలను నిర్వహిస్తామని ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ భద్రయ్య, సూపర్‌వైజర్ రమేల్, ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ జున్నూతుల రామ్ రెడ్డి, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు

**డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్**



**నర్సంపేట మార్చి ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):**

నర్సంపేట పట్టణంలోని వివిధ ఆసుపత్రి ల స్కానింగ్ సెంటర్లలో వైద్య ఆరోగ్యశాఖ వారు తనిఖీలు చేపట్టారు వివిధ స్కానింగ్ సెంటర్లలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు అనుమతితో జననీ నర్సింగ్ హోమ్, కరుణ శ్రీ హాస్పిటల్, వేదా స్కానింగ్ సెంటర్లలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ వో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ లేకుండా వివిధ రకాల సేవలు అందిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. భృణహత్యలు చేస్తున్నట్లు వివిధ పత్రికలలో ప్రచారాన్ని గుర్తు చేశారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసి బృణ హత్యలు చేసినట్లయితే వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణను ప్రోత్సహించిన తల్లిదండ్రులను అంగీకరించి పరీక్షలు చేసిన వైద్యులను చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఐ ప్రకాష్ డాక్టర్ విజయకుమార్ విజయలక్ష్మి, లీల,వసంత, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి




**వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):**

హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయుటకు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా నుండి కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో బిఎల్ఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి బిఎల్ఓ లను ఎంపిక చేసి నివేదికలను ఈ ఆర్ వో లకు సమర్పించాలని సూచించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 58 శాతం మ్యాపింగ్ పూర్తయిందని పేర్కొన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మాత్రమే కొంత పెండెన్సీ ఉన్నట్లు వెల్లడించారు. అలాగే జిల్లాలో నిర్వహించిన డెమోగ్రాఫికల్ సిగ్నల్ ఎంట్రీ లో 290 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సుమ, సంబంధిత మండలాల తహసిల్దార్లు, ఎలక్షన్ డీటీ రంజిత్ పాల్గొన్నారు.

